Telugu Bhakti Pages

www.telugubhakti.com

Printer friendly version

Join Telugu Bhakti Pages group to get updates/ to participate in Dharmic discussions and to share thrilling religious views and divine experiences.

Click http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/

శ్రీమద్భగవద్గీత

ఓం శ్రీపరమాత్మనే నమః

అథ చతుర్థోఽధ్యాయః - జ్ఞానకర్మసన్న్యాస యోగః

శ్రీభగవాన్ ఉవాచ

1 ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।

వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥

ఇమం-వివస్వతే-యోగం- ప్రోక్తవాన్-అహం-అవ్యయం

వివస్వాన్-మనవే-ప్రాహ-మనుః- ఇక్ష్వాకవే - అబ్రవీత్

అవ్యయం=అవినాశియైన, ఇమం యోగం= ఈ యోగమును, వివస్వతే = సూర్యునికొరకు, అహం= నేను, ప్రోక్తవాన్ = చెప్పితిని, వివస్వాన్ = సూర్యుడు, మనవే = మనువుకొరకు, ప్రాహ= చెప్పెను, మనుః = మనువు, ఇక్ష్వాకునికొరకు, అబ్రవీత్= చెప్పెను.

శ్రీ భగవానుడు ఇట్లు పలికెను - నేను నిత్యసత్యమైన ఈ యోగమును సూర్యునకు తెలిపితిని. సూర్యుడు తన పుత్రుడైన వైవస్వతమనువునకు దీనిని బోధించెను. ఆ మనువు తన కుమారుడైన ఇక్ష్వాకునకు చెప్పెను.

2 ఏవం పరంపరాప్రాప్తమ్ ఇమం రాజర్షయో విదుః ।

స కాలేనేహ మహతా యోగో నష్టః పరంతప ॥

ఏవం-పరంపరాప్రాప్తం- ఇమం-రాజర్షయః-విదుః

సః-కాలేన - ఇహ-మహతా-యోగః-నష్టః-పరంతప

పరంతపః= అర్జునా, ఏవం = ఈ రీతిగ, పరంపరా ప్రాప్తం = పరంపరగా వచ్చిన, ఇమం = ఈ యోగమును, రాజర్షయః= రాజర్షులు, విదుః=తెలిసికొని యుండిరి, సః= ఆ, యోగః = యోగము, మహతా = చాలా, కాలేన = కాలమునకు, ఇహ = ఇప్పుడు, నష్టః = నశించినది.

ఓ పరంతపా ! ఈ విధముగ పరంపరగా వచ్చిన ఈ యోగమును రాజర్షులు తెలిసి కొనిరి. కాని అనంతరము ఈ యోగము కాలక్రమమున భూలోకమునందు అగుపించు టలేదు.

3 స ఏవాయం మయా తేఽద్య యోగః ప్రోక్తః పురాతనః ।

భక్తోఽసి మే సఖా చేతి రహస్యం హ్యేతదుత్తమమ్ ॥

సః- ఏవ-అయం-మయా-తే-అద్య-యోగః-ప్రోక్తః పురాతనః

భక్తః-అసి-మే-సఖా-చ- ఇతి-రహస్యం-హి- ఏతత్ - ఉత్తమం

పురాతనః = ప్రాచీనమైన, సః = ఆ, యోగః ఏవ = యోగమే, మే = నా యొక్క, భక్తః = భక్తుడవు, సఖా చ = సఖుడవును, అసి ఇతి = అయియున్నావని, తే = నీకు, అద్య = ఇప్పుడు, మయా = నాచేతను, అయం = ఇది, ప్రోక్తః = చెప్పబడినది, ఏతత్ = ఇది, ఉత్తమం = శ్రేష్ఠమైనది, రహస్యం హి = రహస్యమైనది గదా.

ఈ యోగము అతి ఉత్తమమైనది. రహస్యముగా ఉంచదగినది. నీవు నాకు భక్తుడవు. ప్రియసఖుడవు. కనుక మిక్కిలి పురాతనమైన ఈ యోగమును నీకు తెలిపి తిని.

అర్జున ఉవాచ

4 అపరం భవతో జన్మ పరం జన్మ వివస్వతః ।

కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥

అపరం-భవతః-జన్మ-పరం-జన్మ-వివస్వతః

కథమేత ద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥

వివస్వతః =సూర్యునియొక్క, జన్మ=జన్మము, పరం=మొదటిది, భవతః= నీయొక్క, జన్మ = జన్మము, అపరం = తరువాతది, ఆదౌ = ఆదియందు, త్వం = నీవు, ప్రోక్తవాన్= చెప్పినవాడవు, ఇతి = అని, కథం = ఎటుల, ఏతత్= దీనిని, విజానీయాం= తెలియగలను.

అర్జునుడు పలికెను - కృష్ణా ! నీ జన్మ ఇటీవలిదే. సూర్యునిజన్మ కల్పాదియందు జరిగినది. అనగా అతి ప్రాచీనమైనది. కనుక నీవు సూర్యునకు దీనిని ఉపదేశించుట ఎట్లు సాధ్యపడును ? దీనిని నేను ఏ విధముగా తెలుసుకోగలను.

శ్రీభగవాన్ ఉవాచ

5 బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।

తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప ॥

బహూని-మే-వ్యతీతాని-జన్మాని-తవ-చ-అర్జున

తాని-అహం-వేద-సర్వాణి-న-త్వం-వేత్థ-పరంతప

అర్జున=అర్జునా, మే నాయొక్కయు, తవ చ = నీ యొక్కయును, బహూని = అనేకములైన, జన్మాని = జన్మములు, వ్యతీతాని = గడిచినవి, తాని= ఆ, సర్వాణి= అన్నిటిని, అహం= నేను, వేద = ఎరుగుదును, పరంతప = అర్జునా, త్వం = నీవు, న వేత్థ = తెలియజాలవు.

శ్రీ భగవానుడు తెలిపెను - ఓ పరంతపా ! అర్జునా ! నాకును నీకును అనేక జన్మలు గడచినవి. కాని వాటిని అన్నింటిని నేను ఎఱుంగుదును. నీ వెఱుగవు.

6 అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ ।

ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥

అజః-అపి-సన్-అవ్యయాత్మా-భూతానాం- ఈశ్వరః -అపి-సన్

ప్రకృతిం-స్వాం-అధిష్ఠాయ-సంభవామి- ఆత్మమాయయా

అజః అపి సన్= పుట్టుక లేనివాడనైనను, అవ్యయాత్మా= అవినాశియైనను, భూతానాం = ప్రాణులకు, ఈశ్వరః అపి సన్= ప్రభువునయ్యును, స్వాం = స్వకీయమైన, ప్రకృతిం = స్వభావమును, అధిష్ఠాయ = ఆశ్రయించి, ఆత్మమాయయా = నా మాయ చేతనే, సంభవామి = పుట్టుచున్నాను.

నేను పుట్టుక లేనివాడను, నిత్యుడను, సమస్త ప్రాణులకు ఈశ్వరుడను. అయినను నా ప్రకృతిని అధీనములో నుంచుకొని, నా యోగమాయచే జన్మమెత్తుచున్నాను.

7 యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత ।

అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్ ॥

యదా-యదా-హి-ధర్మస్య-గ్లానిః-భవతి-భారత

అభ్యుత్థానం-అధర్మస్య-తదా- ఆత్మానం-సృజామి-అహం

భారత = అర్జునా, యదాయదా= ఎప్పుడెప్పుడు, ధర్మస్య = ధర్మమునకు, గ్లానిః= హాని, అధర్మస్య = అధర్మమునకు, అభ్యుత్థానం= అభివృద్ధి, భవతి = కలుగుచున్నదో, తదా = అప్పుడు, ఆత్మానం= ఆత్మయైన నన్ను, అహం= నేను, సృజామి హి = సృజించుచున్నాను.

ఓ భారతా ! ధర్మమునకు హాని కలిగినప్పుడు, అధర్మము పెచ్చుపెరిగిపోవుచున్నప్పుడును నన్ను నేను సృజించుకొందును. అనగా సాకారరూపముతో ఈ లోకమున అవతరింతును.

8 పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్ ।

ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

పరిత్రాణాయ-సాధూనాం-వినాశాయ-చ-దుష్కృతాం

ధర్మసంస్థాపనార్థాయ -సంభవామి-యుగే-యుగే

సాధూనాం=సాధువులయొక్క, పరిత్రాణాయ = పరిరక్షణకొరకు, దుష్కృతాం= దుర్మార్గుల యొక్క, వినాశాయ చ = సంహారము కొరకు, ధర్మ సంస్థాపనార్థాయ= ధర్మమును స్థాపించుటకొరకు, యుగేయుగే= ప్రతియుగమునందును, సంభవామి=పుట్టుచుందును.

సజ్జనులను పరిరక్షించుటకును, దుష్టులను రూపుమాపుటకును, ధర్మమును సుస్థిరమొనర్చుటకును నేను ప్రతియుగమునందును అవతరించుచుందును.

9 జన్మ కర్మ చ మే దివ్యమ్ ఏవం యో వేత్తి తత్త్వతః ।

త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ॥

జన్మ-కర్మ-చ-మే-దివ్యం- ఏవం-యః వేత్తి-తత్త్వతః

త్యక్త్వా-దేహం-పునః-జన్మ-న- ఏతి-మాం- ఏతి సః-అర్జున

అర్జున= అర్జునా, యః = ఎవడు, దివ్యం = దివ్యమైన, మే = నాయొక్క, జన్మ= జన్మమును, కర్మ చ = కర్మమును ఏవం = ఈవిధముగ, తత్త్వతః = యథార్థముగా, వేత్తి = గ్రహించుచున్నాడో, సః = ఆ పురుషుడు, దేహం = దేహమును, త్యక్త్వా = విడిచి, పునః = తిరిగి, జన్మ=జన్మమును, న ఏతి= పొందడు, మాం = నన్నే, ఏతి = పొందును.

ఓ అర్జునా ! ఎవరు నా దివ్యమైన జన్మమును, కర్మమును గూర్చి యథార్థముగా తెలుసుకొనునో అట్టివాడు తనువును చాలించిన పిమ్మట మఱల జన్మింపడు సరికదా ! నన్నే పొందుచున్నాడు.

10 వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।

బహనో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥

వీతరాగభయక్రోధాః-మన్మయా-మాం- ఉపాశ్రితాః

హవః-జ్ఞానతపసా-పూతాః-మద్భావం- ఆగతాః

వీతరాగభయక్రోధాః= విడిచిన అనురాగమును, భయమును, క్రోధమును గలవారును, మన్మయా= నాయందే భావన గలవారును, మాం = నన్ను, ఉపాశ్రితాః = ఆశ్రయించిన వారును నగు, బహవః = అనేకులు, జ్ఞానతపసా = జ్ఞానమనెడి తపస్సుచేత, పూతాః = పవిత్రులైనవారై, మద్భావం = నా స్వరూపమును, ఆగతాః = పొందిరి.

అనురాగము, భయము, క్రోధము వీడిన వారు, దృఢమైన భక్తి తాత్పర్యములతో స్థిరబుద్ధి గలిగి, నన్ను ఆశ్రయించిన భక్తులు పెక్కుమంది జ్ఞానతపస్సంపన్నులై పవిత్రులై నాస్వరూపమును పొందియున్నారు.

11 యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్ ।

మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ॥

యే-యథా-మాం-ప్రపద్యంతే-తాన్-తథా- ఏవ-భజామి- అహం

మమ-వర్త్మ-అనువర్తంతే - మనుష్యాః-పార్థ-సర్వశః

పార్థ=అర్జునా, యే = ఎవరు, యథా = ఎట్లు, మాం = నన్ను, ప్రపద్యంతే=భజింతురో, అహం = నేను, తాన్ = వారలను, తథైవ= అలాగుననే, భజామి=అనుగ్రహించుచున్నాను, మనుష్యాః= మనుజులు, సర్వశః = సర్వవిధముల, మమ= నాయొక్క, వర్త్మ = మార్గమును, అనువర్తంతే = అనుసరించుచున్నారు.

ఓ పార్థా! భక్తులు నన్ను ఎవరు ఏవిధముగా సేవింతురో ఆ విధముగా నేను వారిని అనుగ్రహింతును. మనుష్యులందరును వివిధరీతులలో నా మార్గమునే అనుసరించుచున్నారు.

12 కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః ।

క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥

కాంక్షంతః-కర్మణాం-సిద్ధిం-యజంతే- ఇహ-దేవతాః

క్షిప్రం-హి-మానుషే-లోకే-సిద్ధిః-భవతి-కర్మజా

ఇహ= ఈ లోకమునందు, కర్మణాం = కర్మలయొక్క, సిద్ధిం= ఫలసిద్ధిని, కాంక్షంతః= అభిలషించు జనులు, దేవతాః = ఇంద్రాది దేవతలను, యజంతే = సేవించుచునాన్నిరు, మానుషే = మానవ, లోకే=లోకమునందు, కర్మజా= కర్మవలనపుట్టిన , సిద్ధిః = ఫలప్రాప్తి, క్షిప్రం=శీఘ్రముగ, భవతి హి= కలుగుచున్నదికదా.

ఈ లోకమున కర్మఫలములను ఆశించువారు ఇతర దేవతలను పూజింతురు. ఏలనన అట్లు చేయుటచే కర్మలవలన కలుగు సిద్ధి వారికి శీఘ్రముగా కలుగుచున్నది.

13 చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః ।

తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥

చాతుర్వర్ణ్యం-మయా-సృష్టం-గుణకర్మ-విభాగశః

తస్య-కర్తారం-అపి-మాం-విద్ధి-అకర్తారం-అవ్యయం

మయా= నాచేత, చాతుర్వర్ణ్యం= నాలుగు వర్ణములు, గుణకర్మవిభాగశః= గుణకర్మల విభజన చొప్పున, సృష్టం =సృజింపబడెను, తస్య= ఆసృష్టి కర్మమునకు, కర్తారమపి=కర్తనైనను, మాం = నన్ను, అకర్తారం= అకర్తగను, అవ్యయం= అవ్యయునిగను, విద్ధి= తెలిసికొనుము.

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణముల వారిని వారి గుణకర్మల ననుసరించి వేర్వేరుగా సృష్టించితిని. ఈ సృష్టి కార్యక్రమమునకు నేనే కర్తనైనను, శాశ్వతుడను పరమేశ్వరుడను ఐన నన్ను వాస్తవముగ అకర్తను గా తెలిసికొనుము.

14 న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా ।

ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥

న-మాం-కర్మాణి-లింపంతి-న-మే-కర్మఫలే-స్పృహా

ఇతి-మాం-యః-అభిజానాతి-కర్మభిః-న-సః-బధ్యతే

కర్మాణి=కర్మములు, మాం=నన్ను, న లింపంతి = అంటవు, మే=నాకు, కర్మఫలే= కర్మఫల మందు, స్పృహా= కోరిక, న=లేదు, ఇతి = ఈ ప్రకారము, మాం = నన్ను, యః= ఎవడు, అభిజానాతి =తెలిసికొనుచున్నాడో, సః=వాడు, కర్మభిః=కర్మచేత, న బద్ధ్యతే=బద్ధుడు కాడు.

నాకు కర్మఫలాసక్తి లేదు. కావున కర్మలు నన్నంటవు. ఈ విధముగా నాతత్త్వమును తెలిసినవారు కర్మలచే బంధింపబడరు.

15 ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః ।

కురు కర్మైవ తస్మాత్ త్వం పూర్వైః పూర్వంతరం కృతమ్ ॥

ఏవం-జ్ఞాత్వా-కృతం-కర్మ-పూర్వైః-అపి-ముముక్షుభిః

కురు-కర్మ- ఏవ-తస్మాత్-త్వం-పూర్వైః-పూర్వతరం-కృతం

ఏవం= ఈ ప్రకారముగ, జ్ఞాత్వా= తెలిసికొని, పూర్వైః= పూర్వీకులైన, ముముక్షుభిః అపి = ముముక్షువులచేత సయితము, కర్మ = కర్మము, కృతం = చేయబడెను, తస్మాత్= ఆ కారణమువలన, త్వం = నీవు, పూర్వైః= పూర్వులైనవారిచేత, కృతం = చేయబడిన, పూర్వ తరం = ప్రాచీనమైన, కర్మ ఏవ= కర్మమునే, కురు= చేయుము.

ఓ అర్జునా ! నా తత్త్వ రహస్యమును దెలిసికొని కర్మల నాచరించిరి. కావున నీవును ఆ పూర్వులవలెనే నిష్కామ భావముతో కర్మల నాచరింపుము.

16 కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।

తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥

కిం-కర్మ-కిం-అకర్మ- ఇతి కవయః- అపి-అత్ర-మోహితాః

తత్-తే-కర్మ-ప్రవక్ష్యామి-యత్-జ్ఞాత్వా-మోక్ష్యసే- అశుభాత్

కర్మ=కర్మము, కిం= ఎట్టిది, అకర్మ= అకర్మము, కిం = ఎట్టిది, ఇతి = ఇట్లని, అత్ర= ఈ విషయమున, కవయః అపి= బుద్ధిమంతులును, మోహితాః= మోహమును పొందిరి, యత్= దేనిని, జ్ఞాత్వా= తెలిసి అశుభాత్ = అశుభమునుండి, మోక్ష్యసే = ముక్తుడవు కాగలవో, తత్=అట్టి, కర్మ=కర్మమును, తే=నీకొరకు, ప్రవక్ష్యామి=చెప్పుదును.

కర్మ అనగా నేమి ? అకర్మ యనగా నేమి ? ఈ విషయమును నిర్ణయించుటలో విద్వాంసులు సైతము తికమకపడుచున్నారు కావున కర్మతత్త్వమును నీకు చక్కగా విశదపరచెదను.

17 కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।

అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥

కర్మణః-హి-అపి-బోద్ధవ్యం-బోద్ధవ్యం-చ-వికర్మణః

అకర్మణః-చ-బోద్ధవ్యం-గహనా-కర్మణః-గతిః

కర్మణః అపి = కర్మయొక్క, (తత్త్వము), బోద్ధవ్యం= తెలిసికొనదగినది, వికర్మణః చ = వికర్మ యొక్కయును, బోద్ధవ్యం = తెలిసికొనదగినది, అకర్మణః చ= అకర్మము యొక్కయు, (తత్త్వము), బోద్ధవ్యం= తెలిసికొనదగినది, కర్మణః= కర్మయొక్క, గతిః=తత్త్వము, గహనా హి = తెలియశక్యము కానిది కదా.

కర్మ తత్త్వమును తెలిసికొనవలెను. అట్లే అకర్మ స్వరూపమును గూడ ఎరుగవలెను. వికర్మ లక్షణములనుకూడా తెలిసికొనుట చాల అవసరము. ఏలనన కర్మతత్త్వము చాల లోతైనది.

18 కర్మణ్యకర్మ యః పశ్యేత్ అకర్మణి చ కర్మ యః ।

స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥

కర్మణి-అకర్మ-యః-పశ్యేత్-అకర్మణి-చ-కర్మ-యః

సః-బుద్ధిమాన్-మనుష్యేషు-సః-యుక్తః-కృత్స్నకర్మకృత్

యః= ఎవడు, కర్మణి=కర్మమునందు, అకర్మ= అకర్మమును, యః = ఎవడు, అకర్మణి చ = అకర్మమునందు, కర్మ= కర్మమును, పశ్యేత్=చూచునో, సః=వాడు, కృత్స్నకర్మకృత్= సర్వకర్మములను చేసినవాడును,యుక్తః= యోగియును, బుద్ధిమాన్= బుద్ధిమంతుడును.

కర్మయందు అకర్మ ను, అకర్మయందు కర్మను దర్శించువాడు మానవులలో వివేకము యుడు. అతడు యోగి మఱియు సమస్తకర్మలు చేయువాడు.

19 యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః।

జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః ॥

యస్య-సర్వే-సమారంభాః-కామసంకల్పవర్జితాః

జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం-తం- ఆహుః-పండితం-బుధాః

యస్య = ఎవనియొక్క, సర్వే=సమస్తములైన, సమారంభాః= కర్మలు, కామసంకల్ప వర్జితాః= కామవాంఛలు లేకయుండునో, జ్ఞానాగ్ని= జ్ఞానమనెడి అగ్నిచేత, దగ్ధకర్మాణం= దహింపబడిన కర్మలు గల, తం = వానిని, పండితం= పండితుడని, బుధాః= జ్ఞానులు, ఆహుః= పేర్కొనిరి.

ఎవని కర్మలన్నియును, శాస్త్రసమ్మతములై, కామసంకల్ప వర్జితములై జరుగునో అట్లే ఎవని కర్మలన్నియును జ్ఞానాగ్నిచే భస్మమగునో అట్టి మహాపురుషుని జ్ఞానులు పండితుడని పేర్కొనిరి.

20 త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః ।

కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్ కరోతి సః ॥

త్యక్త్వా-కర్మఫలాసంగం-నిత్యతృప్తః-నిరాశ్రయః

కర్మణి-అభిప్రవృత్తః-అపి-న- ఏవ-కించిత్-కరోతి-సః

నిత్యతృప్తః=నిత్యతృప్తుడును, నిరాశ్రయః= ఆశ్రయము లేనివాడును, కర్మఫలాసంగం = కర్మఫలమునందలి ఆసక్తిని, త్యక్త్వా= విడిచి, కర్మణి= కర్మయందు, అభిప్రవృత్తః అపి = సంచరించుచున్నవాడైనను, సః=వాడు, కించిత్= కొంచెమైనను, న కరోతి ఏవ= చేయుటయే లేదు.

ఎవడు కర్మఫలమందాసక్తిని విడనాడి నిరంతరము సంతృప్తి కలవాడై దేనిని ఆశ్రయించకనుండునో, అట్టివాడు వాస్తవముగా వాటికి కర్తకాడు.

21 నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।

శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥

నిరాశీః-యతచిత్తాత్మా-త్యక్త సర్వ పరిగ్రహః

శారీరం-కేవలం-కర్మ-కుర్వన్-న- ఆప్నోతి-కిల్బిషం

నిరాశీః= ఆశలేనివాడును, యతచిత్తాత్మా= అంతఃకరణను, దేహమును జయించిన వాడును, త్యక్తసర్వపరిగ్రహః = సకల పరిగ్రహములను విడిచినవాడును, శారీరం= శరీరమునకు సంబంధించిన, కర్మ= కర్మను, కేవలం= కేవలము, కుర్వన్= చేయుచు, కిల్బిషం= పాపమును, న ఆప్నోతి= పొందడు.

అంతఃకరణమును, శరీరేంద్రియములను జయించినవాడు, సమస్త భోగసామగ్రిని పరిత్యజించినవాడు, ఆశారహితుడు ఐన సాంఖ్యయోగి కేవలము శారీరికకర్మలను ఆచరించుచును పాపములను పొందడు.

22 యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః ।

సమః సిద్ధా వసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥

యదృచ్ఛాలాభసంతుష్టః-ద్వంద్వాతీతః-విమత్సరః

సమః-సిద్ధౌ-అసిద్ధౌ -చ-కృత్వా-అపి-న-నిబధ్యతే

యదృచ్ఛాలాభసంతుష్టః = అయాచితముగ లభించినదానితో తృప్తి చెందువాడును, ద్వంద్వాతీతః= ద్వంద్వాతీతుడును, విమత్సరః= మాత్సర్యము లేనివాడును, సిద్ధౌ= సిద్ధించిన విషయములందును, అసిద్ధౌ చ = సిద్ధించని విషయములందును, సమః= సమబుద్ధి గలవాడును, కృత్వా అపి= కర్మలు చేసినను, న నిబధ్యతే= బంధింపబడడు.

అప్రయత్నముగా అమరిన లాభములతో సంతుష్టుడైనవాడు, అసూయలేనివాడు, హర్షశోకాదిద్వంద్వములకు అతీతుడు అయినవాడు సిద్ధియందును, అసిద్ధియందును సమదృష్టి కలిగియుండును. అట్టి కర్మయోగి కర్మలనాచరించుచున్నను వాటి చేత బంధింపబడడు.

23 గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతసః ।

యజ్ఞాయాచరతః కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥

గతసంగస్య-ముక్తస్య-జ్ఞానావస్థిత చేతసః

యజ్ఞాయ- ఆచరతః-కర్మ-సమగ్రం-ప్రవిలీయతే

గతసంగస్య= ఆసక్తిలేనివాడును, ముక్తస్య = జీవన్ముక్తుడును, జ్ఞానావస్థిత చేతసః= జ్ఞానమునందు నిలిచిన చిత్తము గలవాడును, యజ్ఞాయ= యజ్ఞము కొరకు, ఆచరతః= ఆచరించువానియొక్క, కర్మ = కర్మము, సమగ్రం= సంపూర్ణముగ, ప్రవిలీయతే= నశించిపోవుచున్నది.

ఏలనన ఆసక్తి, దేహాభిమానము, మమకారము ఏ మాత్రమూ లేనివాడును, పరమాత్మజ్ఞానమునందే నిరంతరము మనస్సును లగ్నమొనర్చినవాడును, కేవలము యజ్ఞార్థమే కర్మలను ఆచరించువాడును అగు మనుష్యుని యొక్క కర్మలన్నియును పూర్తిగా విలీనములగును. అనగా నశించిపోవును.

24 బ్రహ్మార్పణం బ్రహ్మ హవిః బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।

బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥

బ్రహ్మ-అర్పణం-బ్రహ్మ-హవిః-బ్రహ్మాగ్నౌ-బ్రహ్మణా-హుతం

బ్రహ్మ- ఏవ-తేన-గంతవ్యం- బ్రహ్మకర్మ సమాధినా

అర్పణం= హోమసాధనములు, బ్రహ్మ= బ్రహ్మమే, హవిః= హవిస్సు, బ్రహ్మ= బ్రహ్మమే, బ్రహ్మాగ్నౌ = బ్రహ్మమనెడి అగ్నియందు, బ్రహ్మణా= బ్రహ్మస్వరూపునిచేత, హుతం=హోమం చేయబడినదియును, బ్రహ్మకర్మ సమాధినా= బ్రహ్మకర్మ సమాధి నిష్ఠుడయిన, తేన = అతనిచేత, గంతవ్యం= పొందదగిన ఫలము, బ్రహ్మైవ = బ్రహ్మమే.

యజ్ఞకార్యములయందు ఉపయుక్తమగు స్రువాదిసాధనములు బ్రహ్మము. హోమము చేయబడు ద్రవ్యము బ్రహ్మము. అగ్నియు బ్రహ్మము. యజ్ఞము

నాచరించు కర్తయు బ్రహ్మము. హవనక్రియయు బ్రహ్మము. ఈ బ్రహ్మకర్మయందు స్థితుడైయుండు యోగి ద్వారా పొందదగిన యజ్ఞఫలము గూడ బ్రహ్మమే అయియున్నది.

25 దైవమేవాపరే యజ్ఞం యోగినః పర్యుపాసతే ।

బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥

దైవం- ఏవ-అపరే-యజ్ఞం-యోగినః-పర్యుపాసతే

బ్రహ్మాగ్నౌ- అపరే- యజ్ఞ -యజ్ఞేన- ఏవ- ఉపజుహ్వతి

అపరే=కొందరు, యోగినః=యోగులు, దైవం=దేవతాసంబంధమైన, యజ్ఞం ఏవ= యజ్ఞమునే, పర్యుపాసతే= ఉపాసించుచున్నారు. అపరే = మరికొందరు,బ్రహ్మాగ్నౌ = బ్రహ్మమను అగ్నియందు, యజ్ఞం= యజ్ఞమును, యజ్ఞేన ఏవ= యజ్ఞముచేతనే, ఉపజుహ్వతి = హోమము చేయుచున్నారు.

కొందఱు యోగులు దైవపూజారూపయజ్ఞమును చక్కగా అనుష్ఠింతురు. మఱికొందఱు యోగులు జీవబ్రహ్మైక్యభావనచే జీవుని పరబ్రహ్మమను అగ్నియందు హోమము చేయచున్నారు.

26 శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।

శబ్దాదీన్ విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి ॥

శ్రోత్రాదీని- ఇంద్రియాణి- అన్యే- సంయమాగ్నిషు-జుహ్వతి

శబ్దాదీన్- విషయాన్-అన్యే- ఇంద్రియాగ్నిషు -జుహ్వతి

అన్యే=కొందరు, శ్రోత్రాదేని=శ్రోత్రము మొదలయిన, ఇంద్రియాణి= ఇంద్రియములను, సంయమాగ్నిషు= సంయమమనెడి అగ్నియందు, జుహ్వతి=హోమము చేయుచున్నారు, అన్యే= మరికొందరు, శబ్దాదీన్= శబ్దము మొదలైన, విషయాన్= విషయములను,

ఇంద్రియాగ్నిషు= ఇంద్రియములనెడి అగ్నియందు, జుహ్వతి=హోమముచేయు చున్నారు.

కొందరు యోగులు మనోనిగ్రహము ద్వారా శ్రోత్రాది ఇంద్రియములను అదుపు చేయుదురు. తత్ఫలితముగా శబ్దాది విషయములు ఎదురుగా ఉన్నను లేకున్నను వాటిప్రభావము వారి ఇంద్రియములపై

ఏ మాత్రమూ ఉండదు.

27 సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।

ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥

సర్వాణి- ఇంద్రియకర్మాణి-ప్రాణకర్మాణి-చ-అపరే

ఆత్మ సంయమ యోగాగ్నౌ- జుహ్వతి-జ్ఞానదీపితే

అపరే=మరికొందరు, సర్వాణి= సమస్తములైన, ఇంద్రియ కర్మాణి= ఇంద్రియ చేష్టలను, ప్రాణకర్మాణి చ = ప్రాణవ్యాపారములను, జ్ఞానదీపితే= జ్ఞానములచేత వెలిగింప బడిన, ఆత్మసంయమ యోగాగ్నౌ = ఆత్మసంయమయోగమనెడి అగ్నియందు, జుహ్వతి= హోమము చేయుచున్నారు.

కొందరు ఇంద్రియముల పంచప్రాణముల వ్యాపారములను జ్ఞానదీప్తమైన ఆత్మ సంయమయోగమనెడి అగ్నియందు హోమము చేయుచున్నారు.

28 ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే ।

స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః ॥

ద్రవ్యయజ్ఞాః-తపోయజ్ఞాః-యోగయజ్ఞాః-తథా-అపరే

స్వాధ్యాయ జ్ఞానయజ్ఞా-చ-యతయః-సంశితవ్రతాః

అపరే=కొందరు, ద్రవ్యయజ్ఞాః= ద్రవ్యయజ్ఞము గలవారును, తపోయజ్ఞాః= తపస్సనెడి యజ్ఞము గలవారును, యోగయజ్ఞాః= యోగమనెడి యజ్ఞము గలవారును, తథా= ఆరీతినే, స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాః చ = స్వాధ్యాయ జ్ఞానరూపములైన యజ్ఞములు గలవారును, యతయః= ప్రయత్నము చేయువారును, సంశితవ్రతాః= దృఢవ్రతము గలవారై యున్నారు.

కొందఱు ద్రవ్యసంబంధ యజ్ఞములను మఱికొందఱు తపోరూపయజ్ఞములను, కొందఱు యోగరూపయజ్ఞములను చేయుదురు. మఱికొందరు స్వాధ్యాయ యజ్ఞములను జ్ఞానయజ్ఞములను ఆచరించుచున్నారు.

29 అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాపరే ।

ప్రాణాపానగతీ రుధ్వా ప్రాణాయామపరాయణాః ॥

అపానే-జుహ్వతి-ప్రాణం-ప్రాణే-అపానం-తథా-అపరే

ప్రాణాపానగతీ-రుద్ధ్వా-ప్రాణాయామ పరాయణాః

తథా=అటులనే, అపరే=మరికొందరు, ప్రాణాయామపరాయణాః= ప్రాణాయామ పరాయణులైనవారు, ప్రాణాపానగతీ= ప్రాణాపానగతులను, రుద్ధ్వా= అడ్డగించి, అపానే= అపానమునందు, ప్రాణం= ప్రాణవాయువును, ప్రాణే= ప్రాణవాయువునందు, అపానం= అపాన వాయువును, జుహ్వతి= హోమము చేయుచున్నారు.

కొందరు యోగులు అపానవాయువునందు ప్రాణవాయువును, మఱికొందరు ప్రాణవాయువునందు అపానవాయువును హవనము చేయుదురు.

30 అపరే నియతాహారాః ప్రాణేన్ ప్రాణేషు జుహ్వతి ।

సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషః ॥

అపరే-నియతాహారాః-ప్రాణాన్-ప్రాణేషు-జుహ్వతి

సర్వే-అపి- ఏతే-యజ్ఞవిదః-యజ్ఞక్షపిత-కల్మషాః

అపరే=మరికొందరు, నియతాహారాః= ఆహారనియమము గలవారై, ప్రాణాన్= ప్రాణములను, ప్రాణేషు= ప్రాణములందు, జుహ్వతి= హోమము చేయుచున్నారు, ఏతే= ఈ, సర్వేఽపి= అందరునుకూడా, యజ్ఞవిదః= యజ్ఞము నెరిగినవారు, యజ్ఞక్షపిత కల్మషాః= యజ్ఞముచేత కల్మషము నశించినవారు

ఇంకను కొందఱు నియమితాహార నిష్ఠితులై, ప్రాణయామ పరాయణులైనవారు ప్రాణాపాన గమనములను నిలిపి, ప్రాణములను ప్రాణములయందే హవనము చేయుదురు. యజ్ఞవిదులైన వీరందరు యజ్ఞముల ద్వారా పాపములను రూపుమాపుదురు.

31 యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్ ।

నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥

యజ్ఞశిష్టామృతభుజః-యాంతి-బ్రహ్మ-సనాతనం

న-అయం- లో కః-అస్తి-అయజ్ఞస్య-కుతః-అన్యః-కురుసత్తమ

కురుసత్తమ=అర్జునా, యజ్ఞశిష్టామృతభుజః=యజ్ఞశేషమైన అమృతమును భుజించువారు, సనాతనం= అనాదియైన, బ్రహ్మ= బ్రహ్మమును, యాంతి = పొందుచున్నారు, అయజ్ఞస్య= యజ్ఞము చేయనివానికి, అయం= ఈ ,లోకః=లోకము, న అస్తి= లేదు, అన్యః= ఇతరలోకము, కుతః= ఎక్కడిది ?

ఓ కురుసత్తమా ! యజ్ఞపూత శేషమైన అమృతమును అనుభవించు యోగులకు సనాతనుడును, పరబ్రహ్మమును అగు పరమాత్మయొక్క లాభము కలుగును. యజ్ఞము చేయనివారికి ఈమర్త్యలోకమే సుఖప్రదము కాదు. ఇంక పరలోక మెక్కడిది ?

32 ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।

కర్మజాన్ విద్ధి తాన్ సర్వాన్ ఏవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥

ఏవం-బహువిధాః-యజ్ఞాః-వితతాః-బ్రహ్మణః-ముఖే

కర్మజాన్-విద్ధి-తాన్-సర్వాన్- ఏవం-జ్ఞాత్వా- విమోక్ష్యసే

ఏవం = ఈప్రకారముగ, బహువిధాః= అనేకవిధములైన, యజ్ఞాః= యజ్ఞములు, బ్రహ్మణః=బ్రహ్మముయొక్క, ముఖే= ముఖమునందు, వితతాః= విస్తరింపబడినవి, తాన్సర్వాన్= వానినన్నింటిని, కర్మజాన్= కర్ణమునుండి పుట్టిన వానినిగ, విద్ధి= తెలిసికొనుము, ఏవం= ఇటుల, జ్ఞాత్వా= తెలిసికొని, విమోక్ష్యసే= విముక్తుడవు కాగలవు.

ఈ ప్రకారముగనే ఇంకను బహువిధములైన యజ్ఞములు వేదములలో సవివరముగా వివరింపబడినవి. ఈ యజ్ఞముల నన్నింటిని త్రికరణశుద్ధిగా ఆచరించినప్పుడే అవి సుసంపన్నములగునని తెలిసికొనుము. ఇట్లు ఈ కర్మతత్త్వమును తెలిసికొనుము, అనుష్ఠానము వలన నీవు ప్రాపంచిక బంధములనుండి సర్వథా విముక్తుడవయ్యెదవు.

33 శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప ।

సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥

శ్రేయాన్-ద్రవ్యమయాత్-యజ్ఞాత్-జ్ఞానయజ్ఞః-పరంతప

సర్వం-కర్మ-అఖిలం-పార్థ-జ్ఞానే-పరిసమాప్యతే

పరంతప = అర్జునా, ద్రవ్యమయాత్= ద్రవ్యమువలన సాధింపబడు, యజ్ఞాత్= యజ్ఞము కంటెను, జ్ఞానయజ్ఞః= జ్ఞానయజ్ఞము, శ్రేయాన్=శ్రేష్ఠమైనది, పార్థ=అర్జునా, సర్వం= సమస్తమైన, కర్మ = కర్మము, అఖిలం= సకలముగా, జ్ఞానే= జ్ఞానమునందు, పరిసమాప్యతే =ముగియుచున్నది.

ఓ పరంతపా ! అర్జునా! ద్రవ్యమయయజ్ఞముకంటెను జ్ఞానయజ్ఞము మిక్కిలి శ్రేష్ఠమైనది. కర్మలన్నియును జ్ఞానమునందే పరిసమాప్తమగును.

34 తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।

ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥

తత్-విద్ధి-ప్రణిపాతేన-పరిప్రశ్నేన-సేవయా

ఉపదేక్ష్యంతి-తే-జ్ఞానం-జ్ఞానినః-తత్త్వదర్శినః

తత్ జ్ఞానం= ఆ జ్ఞానమును, ప్రణిపాతేన= సాష్టాంగ నమస్కారముచేతను, పరి ప్రశ్నేన = నిష్కపట భావముతో ప్రశ్నించుటచేతను, సేవయా= సేవచేతను, తత్త్వదర్శినః = తత్త్వమును దర్శించిన, జ్ఞానినః=జ్ఞానులు, తే=నీకు, ఉపదేక్ష్యంతి= ఉపదేశింపగలరు.

అట్టి జ్ఞానము, తత్త్వవేత్తలగు జ్ఞానులకు సాష్టాంగ నమస్కారమొనర్చి, సమయము చూచి, వినయముగా ప్రశ్నించి, సేవచేసియు వారివలన నెఱుంగుము. వారు తప్పక నీకుపదేశింతురు.

35 యద్ జ్ఞాత్వా న పునర్మోహమ్ ఏవం యాస్యసి పాండవ ।

యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥

యత్-జ్ఞాత్వా-న-పునః-మోహం- ఏవం-యాస్యసి-పాండవ

యేన-భూతాని-అశేషేణ-ద్రక్ష్యసి- ఆత్మని-అథో-మయి

పాండవ=అర్జునా, యత్జ్ఞాత్వా= ఏదితెలిసికొని, పునః= తిరిగి, ఏవం= ఇట్లు, మోహం= మోహమును, న యాస్యసి= పొందవో, యేన= దేనిచేత, భూతాని =భూతములను, అశేషేణ= సాకల్యముగా, ఆత్మని = నీయందు, అథో= పిమ్మటను, మయి = నాయందును, ద్రక్ష్యసి= చూడగలవో.

ఓ అర్జునా ! ఈ తత్త్వజ్ఞానమునెఱింగినచో మఱల ఇట్టి వ్యామోహములో చిక్కుకొనవు. ఈ జ్ఞాన ప్రభావముతో సమస్తప్రాణులను నీలో సంపూర్ణముగా చూడగలవు.

36 అపిచేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।

సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥

అపి-చేత్-అసి-పాపేభ్యః- సర్వేభ్యః-పాపకృత్తమః

సర్వం-జ్ఞానప్లవేన- ఏన-వృజినం-సంతరిష్యసి

పాపేభ్యః సర్వేభ్యః=పాపులందరికంటెను, పాపకృత్తమః= ఎక్కువ పాపములు చేసిన వాడవు. అపి చేత్ అసి=అయినను, సర్వం వృజినం= సమస్తపాపమును, జ్ఞానప్లవేన ఏవ= జ్ఞానమనెడి తెప్పచేతనే, సంతరిష్యసి = దాటగలవు.

ఒకవేళ పాపాత్ములందఱికంటెను నీవు ఒక మహాపాపివి అయినచో, జ్ఞానమనే తెప్ప సహాయముతో పాపసముద్రమునుండి నిస్సందేహముగా పూర్తిగా దాటివేయగలవు.

37 యథైధాంసి సమిద్ధోஉగ్నిః భస్మసాత్కురుతేஉర్జున ।

జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥

యథా- ఏధాంసి-సమిద్ధః-అగ్నిః-భస్మసాత్-కురుతే-అర్జున

జ్ఞానాగ్నిః-సర్వకర్మాణి-భస్మసాత్-కురుతే-తథా

అర్జున-అర్జునా, సమిద్ధః=మండుచున్న , అగ్నిః= నిప్పు, యథా= ఎటుల, ఏధాంసి = కట్టెలను, భస్మసాత్ కురుతే= భస్మముగాజేయునో, తథా=అటుల, జ్ఞానాగ్నిః = జ్ఞానమనెడి అగ్ని, సర్వకర్మాణి= సమస్తకర్మలను, భస్మసాత్ కురుతే= భస్మముగా చేయుచున్నది.

ఓ అర్జునా ! ప్రజ్వలించుచున్న అగ్ని సమిధలను భస్మముచేసినట్లు జ్ఞానమను అగ్ని కర్మలను భస్మమొనరించును.

38 న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।

తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి ॥

న-హి-జ్ఞానేన-సదృశం-పవిత్రం- ఇహ-విద్యతే

తత్-స్వయం-యోగసంసిద్ధః-కాలేన- ఆత్మని-విందతి

జ్ఞానేన సదృశం= జ్ఞానమువలె, పవిత్రం = పావన మొనర్చునది, ఇహ= ఈ లోకమునందు, న విద్యతే హి = లేదు, కాలేన = కాలక్రమమున, యోగసంసిద్ధః= సమత్వ యోగబుద్ధి ద్వారా సిద్ధిపొందినవాడు, తత్ = ఆ జ్ఞానమును, స్వయం= స్వయముగ, ఆత్మని = ఆత్మయందే, విందతి = పొందుచున్నాడు.

ప్రపంచమున జ్ఞానముతో సమానముగ పవిత్రమైనది మరియొకటి లేనేలేదు. శుద్ధాంతఃకరణముగల సాధకుడు బహుకాలమువరకు కర్మయోగాచరణము చేసి, ఆత్మయందు అదే జ్ఞానమును తనంతటతానే పొందుచున్నాడు.

39 శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః ।

జ్ఞానం లబ్ధ్వా పరామ్ శాంతిమ్ అచిరేణాధి గచ్ఛతి ॥

శ్రద్ధవాన్-లభతే-జ్ఞానం-తత్పరః-సంయతేంద్రియః

జ్ఞానం-లబ్ధ్వా-పరాం-శాంతిం-అచిరేణ-అధిగచ్ఛతి

శ్రద్ధావాన్=శ్రద్ధావంతుడును, తత్పరః=తత్పరుడైనవాడును, సంయతేంద్రియః= ఇంద్రియ నిగ్రహము గలవాడును, జ్ఞానం = ఆత్మజ్ఞానమును, లభతే = పొందుచున్నాడు, జ్ఞానం = జ్ఞానమును, లబ్ధ్వా= పొంది, పరాం= పరమైన, శాంతిం= శాంతిని, అచిరేణ = శీఘ్రముగ, అధిగచ్ఛతి = పొందుచున్నాడు.

ఇంద్రియ నిగ్రహము కలవానికి, తదేక నిష్ఠకలవానికి, శ్రద్ధాళువైన మనుజునకు ఈ భగవత్తత్త్వ జ్ఞానము లభించును. ఆ జ్ఞానము కలిగిన వెంటనే అతడు భగవత్తత్త్వ రూపమైన పరమశాంతిని పొందు చున్నాడు..

40 అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।

నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥

అజ్ఞః-చ-అశ్రద్ధధానః-చ-సంశయాత్మా- వినశ్యతి

న-అయం-లోకః-అస్తి-న-పరః-న-సుఖం-సంశయాత్మనః

అజ్ఞశ్చ = జ్ఞానశూన్యుడును, అశ్రద్ధధానశ్చ = శ్రద్ధలేనివాడును, సంశయాత్మా= శంకితుడును, వినశ్యతి =నశించుచున్నాడు, సంశయాత్మనః=సంశయాత్మునకు, అయం= ఈ, లోకః=లోకము, న అస్తి = లేదు, పరః= పరలోకమును, న = లేదు, సుఖం = సుఖమును, న = లేదు.

అవివేకియు, శ్రద్ధారహితుడును అయిన సంశయాత్ముడు పరమార్థ విషయమున అవశ్యము భ్రష్టుడేయగును. అట్టి సంశయచిత్తునకు ఈ లోకమునందుగాని, పరలోకమునందుగాని ఎట్టి సుఖమూ ఉండదు.

41 యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।

ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ ॥

యోగసంన్యస్త కర్మాణం-జ్ఞానసంఛిన్న సంశయం

ఆత్మవంతం-న-కర్మాణి-నిబధ్నంతి-ధనంజయ

ధనంజయా=అర్జునా, యోగసంన్యస్త కర్మాణం= యోగముచేత విడువబడిన కర్మలు గలవానిని, జ్ఞాన సంఛిన్న సంశయం= జ్ఞానముచేత పోగొట్టబడిన సందేహములు గలవానిని, ఆత్మవంతం = ఆత్మవంతుని, కర్మాణి=కర్మములు, న నిబధ్నంతి=బంధింపవు.

ఓ ధనంజయా ! విధిపూర్వకముగ కర్మలను ఆచరించుచు, కర్మ ఫలములను అన్నింటిని భగవదర్పణము చేయుచు, వివేకముద్వారా సంశయములనన్నింటిని తొలగించుకొనుచు, అంతఃకరణమును వశమునందుంచుకొనిన వానిని కర్మలు బంధింపవు.

42 తస్మాదజ్ఞానసంభూతం హృత్స్థం జ్ఞానాసినాత్మనః ।

ఛిత్త్వైనం సంశయం యోగమ్ ఆతిష్ఠోత్తిష్ఠ భారత ॥

తస్మాత్-అజ్ఞాన సంభూతం-హృత్థ్సం-జ్ఞానాసినా- ఆత్మనః

ఛిత్త్వా- ఏనం-సంశయం-యోగం- ఆతిష్ఠ- ఉత్తిష్ఠ- భారత

భారత=అర్జునా, తస్మాత్= అందువలన, హృత్థ్సం = హృదయము నందున్నట్టిదియు, అజ్ఞాన సంభూతం= అజ్ఞానమువలన పుట్టినదియునైన, ఆత్మనః= నీయొక్క, ఏనం= ఈ,సంశయం= సందేహమును. జ్ఞానాసినా= జ్ఞానమనెడి కత్తిచేత, ఛిత్త్వా=నరికి, యోగం = యోగమును, ఆతిష్ఠ= ఆచరింపుము, ఉత్తిష్ఠ= లెమ్ము.

కావున ఓ భారతా ! (అర్జునా!) నీ హృదయమునందు గల అజ్ఞానము వలన పుట్టిన ఈ సంశయమును వివేకజ్ఞానమను ఖడ్గముతో రూపుమాపి, సమత్వరూప కర్మయోగమునందు స్థితుడవై యుద్ధమునకు సన్నద్ధుడవగుము లెమ్ము.

ఓం శ్రీ పరమాత్మనే నమః

అథ చతుర్థోఽధ్యాయః - జ్ఞానకర్మసన్న్యాస యోగః

ఓం తత్సదితి శ్రీమద్భగవద్గీతాసూపనిషత్సు

బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునసంవాదే

జ్ఞానకర్మసన్న్యాసయోగోనామ చతుర్థోఽధ్యాయః